విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 13 ఫిబ్రవరి 2025 8 పేజీలు

అర్హులైన వారికి టిడ్కో ఇళ్లు అందజేయాలి

– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

పి.హరినాథ్ రెడ్డి

విశాలాంధ్ర – సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ రెడ్డి టిడ్కో ఇండ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న టిడ్కో ఇండ్లు 90 శాతం పనులు పూర్తయ్యాయని

2

బాల్యానికి రక్షణ కల్పించడమే లక్ష్యంగా....

బాలల సంక్షేమ, రక్షణ కమిటీ పనిచేయాలి

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి : కలెక్టర్ డాక్టర్.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర – తిరుపతి కలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వ పథకం మిషన్ వాత్సల్య క్రింద బాలల సంక్షేమం వారి బాల్యానికి రక్షణ కల్పించుట లక్ష్యంగా జిల్లా స్థాయి బాలల సంక్షేమ, రక్షణ కమిటీ పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులతో పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం తిరుపతి కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నందు జిల్లా స్థాయి బాలల సంక్షేమ, రక్షణ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కమిటీ నందు జిల్లా కలెక్టర్, చైర్ పర్సన్ గా, సూపరింటెండెంట్ అఫ్ పోలీస్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, కమిషనర్ / చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ – అర్బన్ లోకల్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జిల్లా పరిషత్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా కార్మిక అధికారి, జిల్లా విద్యాధికారి, జిల్లా క్రీడా అధికారి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి, ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ (ఐటిడిపి), జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, జిల్లా ప్రణాళిక అధికారి, జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సభ్యులుగా ఉంటారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు కార్యక్రమాలలో భాగంగా 18 సంవత్సరాల లోపు బాలల సంక్షేమం, సంరక్షణకు అన్ని చర్యలు గ్రామ స్థాయి వరకు గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటుతో గ్రామాల్లో "బడి ఈడు పిల్లలు అందరూ బడిలో ఉండేలా" పనికి వెళ్తున్న బాలకార్మికులు,

2లో

అసంఘటిత కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

ఈ-శ్రమ్ పోర్టల్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయండి – జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర – చిత్తూరు: అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత , సంక్షేమ పథకాల వర్తింపుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఈ – శ్రమ్ పోర్టల్ లో ఉచిత నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో ఈ శ్రమ్ పోర్టల్ లో అసంఘటిత కార్మికుల ఉచిత నమోదు పై జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసంఘటిత కార్మికులు, వలస కార్మికులు , వారి కుటుంబ సభ్యులకు సామాజిక భద్రత నిమిత్తం కేంద్ర ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా ఈశ్రమ్ పోర్టల్ లో ఉచిత నమోదు , గుర్తింపు కార్డులు జారీ చేయడం జరుగుతున్నదన్నారు.

2

సూళ్లూరుపేటలో

చీటీల పేరుతో రూ.5 కోట్లు టోకరా

- మోసపోయామని లబోదిబోమంటూ పోలీసుల్ని ఆశ్రయించిన బాధితులు

విశాలాంధ్ర -సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని గాయత్రినగర్‌లో నివాసం ఉంటూ పాత షార్ బస్టాండ్ వద్ద ఆఫీస్ ఓపెన్ చేసిన కోటూరు రమేష్ కొంతకాలంగా అందరి దగ్గర చీటీలు వేసుకుంటూ ఉండేవాడు సూళ్లూరుపేటతో పాటు పరిసర ప్రాంతాల వారితో మచ్చికగా ఉంటూ చీటీలు వేయించుకొని వుడాయించారని బాధ్యతలు లబోదిబోమని ఏడుస్తున్న బాధ్యతలు. సుమారు రూ.5 కోట్లకు పైగా కోటూరు రమేష్ వద్ద చీటీలు వేసిన బాధితులు రెండు రోజుల నుంచి పత్తాలేకుండాపోయిన చీటీల వ్యాపారి కొటూరు రమేష్ నుండి మోసపోయామని తెలుసుకొని లబోదిబో మంటున్న బాధితులు పోలీస్ స్టేషన్లో పోలీసులు ఫిర్యాదు చేశారు. సుమారు 50 మంది బాధితులు తమ పేర్లను వారికి రావా ల్సిన డబ్బులను పోలీసులకు తెలిపారు. తమ పిల్లల పెళ్లిళ్లు కోసం, తమ పిల్లల చదువుల కోసం, డబ్బుని దాచుకునే ందుకు చీట్లు వేశామని ఇప్పుడు మోసపోయామని రోడ్లపా లయ్యామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఉన్నారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట ఎస్సై బ్రహ్మానాయుడు మాట్లాడుతూ చీటీల పేరుతో

2లో

వేడుకగా....

శ్రీ రామకృష్ణ తీర్థ ముక్కోటి

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్ : తిరుమల శేషాచల అడవుల్లోని పుణ్యతీర్థాల్లో ఒకటైన శ్రీ రామకృష్ణతీర్థ ముక్కోటి బుధవారం వేడుకగా జరిగింది. ప్రతిఏటా మాఘ మాసంలో పౌర్ణమినాడు శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటి నిర్వహించడం ఆనవాయితీ. శ్రీరామకృష్ణ మహర్షి తపోబలంతో ఈ పుణ్యతీర్థాన్ని సృష్టించినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది. శ్రీవారి ఆలయం నుంచి అర్చక సిబ్బంది మంత్రోచ్ఛారణ చేసుకుంటూ ఊరేగింపుగా బయలు దేరి ఉదయం 11 గంటలకు శ్రీ రామకృష్ణ తీర్థానికి చేరుకున్నారు. అక్కడ కొలు వై ఉన్న శ్రీరామచంద్రమూర్తి, శ్రీకృష్ణభగవానుల విగ్రహాలకు పాలు, పెరుగు, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం

2లో

టిడ్కో ఇళ్లు అందజేయాలి

(మొదటి పేజీ తరువాయి) రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని త్వరగా పనులు పూర్తి చేసి అర్హులైనటువంటి వారికి ఇండ్లు ఇవ్వాలని దీనికి స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చొరవ చూపాలని తెలియజేశారు. ఈ బృందంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోదుగుల పార్థసారథి నియోజకవర్గ కార్యదర్శి సుధాకర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి ఏ. ఆనందబాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఇలప నాగేంద్ర బాబు, వ్యవసాయ కార్మిక సంఘం ఏ బాలయ్య, లక్ష్మి, బాలు, నియోజకవర్గ సమితి సభ్యులు తొండ అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రామకృష్ణ తీర్థ ముక్కోటి

(మొదటి పేజీ తరువాయి) సమర్పించారు. రామకృష్ణ తీర్థానికి వెళ్లే భక్తులకు పాపవినాశనం డ్యామ్ వద్ద పొంగలి, ఉప్మా, సాంబారన్నం, పెరుగన్నం, పులిహోర పొట్లాలు, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లను శ్రీవారి సేవకులు పంపిణీ చేశారు. తీర్థం వద్ద టీటీడీ వైద్య విభాగం ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటుచేసి భక్తులకు మందులు పంపిణీ చేశారు. టీటీడీ ఇంజినీరింగ్, అటవీ విభాగాల ఆధ్వర్యంలో మార్గమధ్యంలో పలుచోట్ల భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా నడకమార్గాలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బాలల సంక్షేమ, రక్షణ కమిటీ పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి) బెగ్గింగ్ చేసే బాలలను గుర్తించి వారిని పని నుండి విముక్తి కల్పించి వారిని షెల్టర్ హోమ్స్ నందు నమోదు చేయించి వారికి బ్రిడ్జి ఎడ్యుకేషన్ అందేలా చూడాలని సూచించారు. అలాగే బిచ్చం ఎత్తుకునే బాలలను గుర్తించి వారిని అందుబాటులో ఉన్న షెల్టర్ హోమ్స్ నందు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సూచనల మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే బాల్య వివాహాలు జరగకుండా గ్రామాల్లో చర్యలు తీసుకోవాలని సూచించారు. శిశుగృహ నందు సున్నా నుండి 6సం.ల లోపు పిల్లలను చేర్పించి వారికి సంరక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని అందుకొరకు శిశుగృహ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ నెల ఆఖరుకు పూర్తి చేయాలని అన్నారు.కమిటీ సభ్యులకు జువెనైల్ జస్టిస్ చట్టం పై అవగాహన కలిగి ఉండాలని, తప్పి పోయిన బాలలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు పెట్టి వారిని సంరక్షణ కేంద్రాలకు పంపాల్సి ఉంటుంది అని తెలిపారు. అత్యంత కీలకమైన కమిటీ ఇది అని, రాష్ట్ర స్థాయిలో చీఫ్ సెక్రటరీ ఈ కమిటీకి అధ్యక్షత వహిస్తారని తెలిపారు. గ్రామ బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు ఏర్పాటుతో ప్రతి పదిహేను రోజులకు ఒకసారి సమావేశమై 18 సంవత్సరాల బాలల భవిష్యత్తుకు తీసుకున్న చర్యలపై సమీక్షించుకోవాల్సి ఉంటుందని, అలాగే ప్రతి నెలలో ఒకసారి జిల్లా స్థాయి బాలల సంక్షేమ, రక్షణ కమిటీ సమావేశం కావాలని, సమీక్షించుకుని తీసుకున్న నిర్ణయాలు అమలుకు చర్యలు చేపట్టి బాలల హక్కులను పరిరక్షిస్తూ, వారి సంక్షేమానికి అన్ని విభాగాధిపతులు సమన్వయంతో కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి, సాధికారత అధికారి వసంత బాయి, మహిళా డిఎస్పి శ్రీలత, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ చిన్న లాలప్ప, జిల్లా ప్రణాళిక అధికారి ప్రేమ్ చంద్ర, మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

అసంఘటిత కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

(మొదటి పేజీ తరువాయి) 16 నుండి 59 సంవత్సరాల వయసు లోపు ఉండి ఆదాయపు పన్ను చెల్లించని వారు, ఈపిఎఫ్ , ఈఎస్ఐ సదుపాయంలేని వారు ఈ%-%శ్రమ్ లో నమోదు చేసుకోవచ్చునన్నారు. ఈ కార్డుల జారీకి సంబంధించి వ్యవసాయ అనుబంధ శాఖలలో పని చేసే సన్న, చిన్నకారు రైతులు వ్యవసాయ కూలీలు, చేనేత కార్మికులు, ఉపాధి కూలీలు ఇలా వివిధ రంగాలలో అసంఘటిత కార్మికులుగా ఉన్న వారందరినీ సంబంధిత శాఖల వారు మండల, గ్రామ స్థాయిలోని అధికారులతో సమన్వయం చేసుకుని నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. తద్వారా ఈ కార్మికులకు వారి కుటుంబాలకు భద్రత కలుగుతుందని, ఈ దిశగా అధికారులు పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశం లో జెడ్పి సిఈఓ రవికుమార్ నాయుడు, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ఓంకార్, డ్వామా పిడి రవికుమార్, బిసి కార్పొరేషన్ ఈడి శ్రీదేవి, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారి మురళికృష్ణ, జిల్లా సంఘిక సంక్షేమ అధికారి చెన్నయ్య, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రూ. 5 కోట్లు టోకరా

(మొదటి పేజీ తరువాయి) ప్రజలను మోసం చేసిన వారిపై కఠిన చర్యలు చేపడతామని తెలిపారు. ఎవరు చీటీలు వేయకూడదని, చీటీలు వేసి ఇలా మోసపోకూడదని పేట ప్రజలకు ఎస్సై బ్రహ్మానాయుడు తెలిపారు.

ముగ్గురు అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్టు

- రూ.25 లక్షల విలువైన బంగారం, ఒక కారు స్వాధీనం

- విలేకర్ల సమావేశంలో ఎస్పి వి.హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర-తిరుపతి: ఇళ్లలో ఎవరూ లేని సమయంలో ఇళ్ల తాళాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు తెలిపారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జనవరి 18, 23 తేదీలలో శెట్టిపల్లి పంచాయతీ, తిరుమల నగర్‌లో నివాసం ఉంటున్న ఎస్.వి.రవి, వరదాచారి గృహాల్లోని బీరువా, అలమరలలో ఉంచిన బంగారు నగలు దొంగతనానికి గురికావడంతో తిరుచానూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ నాగభూషణం రావు పర్యవేక్షణలో, చంద్రగిరి డిఎస్పి ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ సునీల్ కుమార్, సిబ్బంది అరుణ, జగన్నాథ రెడ్డి, సాయినాథ్ చౌదరితో కలిసి బృందాలుగా ఏర్పడి పాత నేరస్తుల గురించి విచారించి వారి కదలికలపై నిఘా పెట్టారు. బుధవారం తిరుపతి-కరకంబాడి రోడ్డులోని మంగళం వద్ద నేరాలకు అలవాటుపడిన ముగ్గురు అంతర్ రాష్ట్ర ముఠాను అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి సుమారు రూ. 20 లక్షల విలువైన 277 గ్రాముల బంగారు ఆభరణములు, సుమారు రూ.40 వేల విలువైన 550 గ్రాముల వెండి ఆభరణములుఉ మరియు ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన తిరుచానూరు పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి.సునీల్ కుమార్ యస్.ఐలు ఎం.అరుణ, జగన్నాధ రెడ్డి, సాయినాథ్ చౌదరి, క్రైమ్ పార్టీ సిబ్బంది పి.సి లు ప్రభాకర్, ప్రసాద్, ఎల్.బి.ప్రసాద్‌లను జిల్లా ఎస్పీ అభినందించి వారికి నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.హేమంత్ ట్రైన్ ఐపీఎస్, అదనపు ఎస్పీ నాగభూషణరావు క్రైమ్స్, ప్రసాద్ డీఎస్పీ చంద్రగిరి, సునీల్ సీఐ, సాయినాథ్ ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

8 సంక్షేమ హాస్టల్ భవనాల మరమ్మతులకు రూ.1.56 కోట్లు విడుదల

ఏఎస్ డబ్ల్యుఓ షకీల

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు 8 ప్రభుత్వ హాస్టల్ భవనాలను రిపేర్లు చేయించి విద్యార్థులకు సౌకర్యం కల్పించడానికి గాను రూ.1.56 కోట్లుతో పనులు చేయడానికి నిధులు మంజూరైందని ఎఎస్ డబ్ల్యుఓ షకీలా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని హాస్టల్ భవనాలు చాలా చోట్ల మరమ్మతులకు గురైందని తెలుసుకొని, ఆ భవనాలను రిపేర్ చేయడానికి నిధుల కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపించారని పేర్కొన్నారు. హాస్టల్లో చదివే పేద విద్యార్థుల సమస్యలను గుర్తించారని, కలెక్టర్ సహకారం వల్ల ప్రభుత్వం ద్వారా ఎనిమిది హాస్టల్ బోనాలపై రాష్ట్ర ప్రభుత్వం రూ.1.56 కోట్లు తో పనులు చేయడానికి మంజూరు ఉత్తర్వులు వచ్చాయన్నారు. గంగాధర నెల్లూరు మండల కేంద్రంలోని బాలుర హాస్టల్ భవనానికి రూ.22 లక్షలు, బాలికల హాస్టల్ భవనానికి రూ.21 లక్షలు, తూగుండ్రం హాస్టల్ భవనానికి రూ.20.50 లక్షలు, ఎస్ఆర్ పురం మండలం కొత్తపల్లిమిట్ట హాస్టల్ భవనానికి రూ.33 లక్షలు, పెనుమూరు హాస్టల్ భవనానికి రూ.10 లక్షలు, ఉగ్రాణంపల్లి హాస్టల్ భవనానికి రూ.17.50 లక్షలు, పుతలపట్టు హాస్టల్ భవనానికి రూ.16 లక్షలు, పి కొత్తకోట హాస్టల్ భవనానికి రూ.16 లక్షలు నిధులు మంజూరు అయిందని, త్వరలోనే హాస్టల్ భవనాలు పనులు ప్రారంభమవుతుందన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలు సీజ్

విశాలాంధ్ర-పాలసముద్రం: మండలంలోని వనదుర్గాపురం పరిధిలో ఎటువంటి బిల్లులు లేకుండా టిప్పర్లతో మట్టిని తరలిస్తున్న వాహనాలను బుధవారం నాడు తెల్లవారుజామున డి.ఎస్.పి మహమ్మద్ అజీజ్ ఎస్సై చిన్న రెడ్డప్ప వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. వీటిపై విచారణ జరిపి తరువాత చర్యలు తీసుకుం టామని వారు అన్నారు. అదేవిధంగా ఎవరైనా అక్రమాలకు పాల్పడిన అక్రమ రవాణా చేసిన ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని వారన్నారు. మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘ పెట్టామని రాత్రిపూట గస్తీలు నిర్వహిస్తున్నామని ఎంతటి వారైనా అక్రమాలకు పాల్పడితే జైలుకు పంపడం ఖాయమన్నారు. గ్రామాల్లో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు అనుమాన స్థితిలో కనపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శివయ్య పండుగకు విచ్చేయండి

- శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈనెల 21 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇటు రాష్ట్ర మంత్రులకు, అటు కేంద్ర మంత్రులకు, బాలీవుడ్, టాలీవుడ్ సినీ ప్రముఖులకు ప్రతి ఒక్కరిని ఆహ్వానించడం జరుగుతుందని గత సమావేశంలో ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్నడూ ఎరుగని రీతిలో ఈసారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న తరుణంలో ఎమ్మెల్యే అతిథు లకు ఆహ్వాన పత్రిక లు అందించడం కోసం పరుగులు తీస్తున్నారు. మొదటగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర మంత్రులకు ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న ఉమ్మడి ప్రభుత్వ కేంద్ర మంత్రులు అందరికీ ఆహ్వానం పత్రికలు అందిస్తున్నారు. ఆలయంలో ఉత్సవాల ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. అధికారుల సమయంతో సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో అధికారులు కూడా తగ్గట్లు ఏర్పాటు చేపడుతున్నారు. బుధవారం ఉదయం ఢిల్లీ పార్లమెంట్ స్పీకర్ ఓంమ్ బిర్లాకు, కేంద్రమంత్రి పియూష్ గోయల్ కు పలువురు ఎంపీలకు ఆహ్వాన పత్రికలు అందజేసి శివయ్య పండుగకు విచ్చేయాలని కోరారు.

ప్రభుత్వ భూమిని కాపాడండి

- గ్రామస్తులు చే సర్వే

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : ప్రభుత్వ భూమిని ఆక్రమణకు గురికా కుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని తలారివెట్టు గ్రామస్తులు సర్వే చేసే అధికారులను కోరారు. మండలంలోని తలారివెట్టు గ్రామంలో బుధవారం సర్వే చేపట్టారు, సర్వే నెంబర్లు 83/3,88,86,123 నెంబర్లలో సుమారు ఏ 4 -11 సెంట్లు కాలువ పోరంబోకు భూమిని ఆక్రమణకు గురికాకుండా సర్వే చేయాలని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో, అధికారులు సర్వే చేశారు. గ్రామ ప్రజల ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ వెట్టి ప్రసాద్, ఎంపీటీసీ చలపతి, గ్రామ పెద్దలు వేములయ్య వేనాటి వెంకటయ్య తదితరులు సర్వేలు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణంలోని బీసీ శ్రేణులు కోదండం కుటుంబ సభ్యులు బుధవారం జ్ఞాన ప్రసూన (అమ్ములు) రెండో వర్ధంతి సందర్భంగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ సమీపంలోని సూపర్ బజార్ కూ డలి వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు అమరా రెడ్డి, మధు, పవన్,మురళి, వాసు, చంద్ర, ధర్మారెడ్డి, ఆనంద్, బాలాజీ, ఈశ్వర, శరణ్, గిరి, శ్రీనివాసులు, లోకేష్, కుమార్ తదితరులు పాల్గొని. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయ భక్తులకు, నిరుపేదలకు అల్పాహారంతో పాటు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

రహదారి భద్రత - మీజీవితానికి రక్ష

- గూడూరు ఆర్టీవో కిషోర్

విశాలాంధ్ర - గూడూరు : రహదారి భద్రత మీ జీవితానికి రక్ష అని గూడూరు ఆర్టీవో కిషోర్ పేర్కొన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలు లో భాగంగా గూడూరు పట్టణంలోని ఆర్టీ వో కార్యాలయ ఆవరణంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గూడూరు ఆర్టీవో కిషోర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.ద్వి చక్ర వాహనాలు నడిపే వారు తప్ప కుండా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఎం.వి. ఐ లు సునీల్, జకీర్ , శాంతి , తదితరులు పాల్గొన్నారు.

14న చిత్తూరు ఉపాధి కార్యాలయంలో ఉద్యోగా మేళా

- జిల్లా ఉపాధి అధికారి

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రముఖ సంస్థలలో ఉద్యోగముల భర్తీ కొరకు జిల్లా ఉపాధి కార్యాలయం, చిత్తూరు నందు ఈ నెల 14 న ఉద్యోగా మేళా నిర్వహిస్తున్నామని, ఉద్యోగ మేళా లో పలు సంస్థల ప్రతినిధులు పాల్గొంటున్నారని, అభ్యర్థుల వయసు 18 నుండి 35 మధ్య కల్గి, 10వ తరగతి, ఐటిఐ, ఇంటర్మీడియట్, ఫార్మసీ చేసిన అభ్యర్థులు అర్హులని, ఎంపికైన అభ్యర్థులకు నెలకు జీతం కనీసం రూ. 10,000 నుండి గరిష్టం రూ. 19,000 వరకు ఇవ్వబడునని, అర్హత అసక్తి కలిగిన అభ్యర్థులు 14 తేదీ, ఉదయం 10 గం. లకు జిల్లా ఉపాధి కార్యాలయం, చిత్తూరు నందు నిర్వహించబోయే ఉద్యోగా మేళా కు హాజరు కావలసిందిగా జిల్లా ఉపాధి అధికారి పద్మజ ఒక ప్రకటనలో తెలిపారు.

వృద్ధులకు...

అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోనే వృద్ధాశ్రమంలో వృద్ధులకు బుధ వారం స్పందన పుట్టినరోజు సందర్భంగా తండ్రి గంగాధరం ఫిజికల్ డైరెక్టర్,తల్లి రూప మీరు కుటుంబ సమేతంగా అన్నదా నం నిర్వహించారు. ఇదే విధంగా ప్రతి ఏడాది అన్నదానం నిర్వహించడం జరుగు తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వృద్ధులను తల్లిదండ్రులతో సమానంగా చూసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు ప్రకాష్, వృద్ధులు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొన్న ట్రాక్టర్ - వ్యక్తికి తీవ్రమైన గాయాలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : బంధువుల ఇంటికి భార్య భర్తలు ద్విచక్ర వాహనంపై ప్రయాణమై వెళుతున్న సమయంలో అతివేగం నిర్లక్ష్యంగా ట్రాక్టర్ ఢీకొన్న సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై విశ్వనాథ నాయుడు సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి రూరల్ మండలం ఉడమలపాడు గ్రామానికి చెందిన దాసరి ప్రసాద్ 35 భార్య వెన్నెల లు ద్విచక్ర వాహనంపై వరదయ్యపాలెం మండలం సంత వేలూరు గ్రామం బంధువులు ఇంటికి వెళ్తుండగా. మండలంలోని పార్లపల్లి పాత బ్రాందీ షాపు సమీపాన రహదారి యందు నిర్లక్ష్యంతో అతివేగంగా ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో భార్యాభర్తలకు రక్త గాయాలయ్యాయి, భర్తకు త్రీవేరమైన గాయాలు కావడంతో భార్యకు స్వల్పమైన గాయాలు అయ్యాయి అతి సమీపాన ఉన్న ఎంజిఎం హాస్పిటల్ ప్రథమ చికిత్స కోసం తరలించారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

వైభవంగా ముగిసిన శ్రీ గోవిందరాజస్వామివారి తెప్పోత్సవాలు

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయ పుష్కరిణిలో ఏడు రోజుల పాటు జరిగిన స్వామివారి తెప్పోత్సవాలు బుధవారంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో భాగంగా ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారు సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు తెప్పలపై ఏడు చుట్లు తిరిగి భక్తులను కటాక్షించారు. అనంతరం ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజనలు, హరికథ, సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

15వ తేదీ వరకు బీసీ కార్పొరేషన్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చు

విశాలాంధ్ర - కార్వేటినగరం : బిసి కార్పొరేషన్ లోన్లు కొరకు దరఖాస్తు చేసుకున్నటకు ఈనెల 15వ తేదీ వరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని కార్వేటి నగర్ ఎంపీడీవో చంద్రమౌళి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల ని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

లోకోస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

సంఘాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి

చిత్తూరు డిఆర్డిఏ పిడి శ్రీదేవి

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లాలో స్వయం సహాయక సంఘాల ఆర్థిక లావాదేవీల తోపాటు సమగ్ర వివరాలను క్రోడీకరించే విధంగా రూపొందించిన లోకోస్ యాప్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి తెలిపారు. బుధవారం చిత్తూరులోని జిల్లా సమాఖ్య సమావేశంలో జిల్లాలోనీ అకౌంటెంట్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఈ యాప్ అంకురార్పణ చిత్తూరు జిల్లాలో జరిగిందని చెప్పారు. ప్రస్తుతం డిజిటలైజేషన్ ప్రక్రియ ఊపొందుకున్న తరుణంలో విధిగా స్వయం సహాయక సంఘాల సమగ్ర వివరాల కోసం ఈ యాప్ ను రూపొందించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో దీనివల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. దీనివల్ల పేపర్ లెస్ తరహాలో సమగ్ర వివరాలను నిక్షిప్తం చేసుకోవచ్చన్నారు. సంఘాల పుట్టుపూర్వోత్తరాలు, ఆర్థిక లావాదేవీలు, డిఆర్‌డిఏ ద్వారా ఇచ్చిన రుణాలు, వాటిని సంఘ సభ్యులు ఎలా సద్వినియోగం చేసుకున్నారు. సంఘాల బ్యాంకు ఆర్థిక లావాదేవీలు, రుణాల రికవరీ, ఆర్థిక కార్యక్రమాలు, సంఘాలకు పలు పథకాల ద్వారా అందుతున్న లబ్ధి, సంఘాల జీవనోపాదులు, సంఘ సభ్యులరికార్డులు, పుస్తకాల నిర్వహణ తో పాటు అన్ని సమగ్ర వివరాలను ఈ యాప్ లో నిక్షిప్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనివల్ల జిల్లావ్యాప్తంగా అన్ని సంఘాల సమగ్ర వివరాలను సులభతరంగా తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. కావున ఈ యాప్ వినియోగం పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ యాప్ వల్ల భవిష్యత్తులో సంఘ సభ్యుల ఆర్థిక లావాదేవీలు పారదర్శకంగా కొనసాగే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తులో మంచి ప్రయోజనాలకు నాందిగా మారుతున్న లోకోస్ విధానం పట్ల నిర్లక్ష్యం చేయకుండా సమగ్ర సమాచారాన్ని ఇందులో క్రోడీకరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే సంఘాల తీర్మానాలను కూడా సక్రమంగా కొనసాగించాలని, ప్రతి సంఘము ఆర్థిక క్రమశిక్షణ పాటించాలన్నారు.ఈ సమావేశంలో డిపిఎం సుబ్బారెడ్డి, ఏపీఎంలు హేమ, జ్యోతి, అకౌంటెంట్లు పాల్గొన్నారు.

పాలిటెక్నికల్ కళాశాలను సందర్శించిన రాష్ట్ర సాంకేతిక విద్యా కమిటీ బృందం

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలను రాష్ట్ర సాంకేతిక ఉన్నత విద్యా కమిటీ బృందం బుధవారం సందర్శించారు. కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ బ్రాంచ్ ఎన్బిఏకు వెళ్తున్న నేపథ్యం లో సాంకేతిక విద్య బోర్డు సభ్యులు కళాశాలలో వివిధ విభాగాలను పరిశీలించారు. ఈ క్రమంలో రాష్ట్ర సాంకేతిక ఉన్నత విద్యా కమిటీ బృందం డాక్టర్ విజయ భాస్కర్, డాక్టర్ సుబ్బారెడ్డి తదితరులు కళాశాలను సందర్శించి ఎలక్ట్రికల్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ బ్రాంచ్ కి సంబంధించిన విద్యార్థుల సామర్థ్యాలను, ల్యాబ్ వసతులను పరిశీలించడంతోపాటు కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారు. జాతీయ విద్యా ప్రమాణాలకు అనుగుణంగా ల్యాబ్ను అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ రిజ్వాన్ అర్షదకు సూచించారు. మళ్లీ మార్చి నెలాఖరులో రెండో విడత పర్యటన ఉంటుందని బృందం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో ఎన్బిఏ కళాశాల కోఆర్డినేటర్ ప్రకాష్ నారాయణ, కళాశాల అధ్యాపకులు భరత్, ప్రభాకర్, జ్యోత్స్న, రజాకర్ తదితరులు ఉన్నారు.

బాలికల- బాలుర పాఠశాలల్లో చార్లెస్ డార్విన్ జయంతి

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట బాలుర, బాలికల పాఠశాల లో బుధవారం డార్విన్ జయంతి ఉత్సవం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జీవశాస్త్ర ఉపాధ్యా యురాలు లావణ్య మాట్లాడుతూ డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం అంకిత భావంతో, నిర్విరామంగా కృషి చేసారన్నారు. అధ్యాపకులు మోహన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంచు కోవాలని పట్టుదలతో చదివి శాస్త్రవేత్తలు కావాలన్నారు. ఈ సందర్భంగా ఓ.వెంకటరమణ మాట్లాడుతూ డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్ని కనుక్కున్న తర్వాత జీవశాస్త్రంలో పెను మార్పులు సంభవించాయని తెలియజే శారు. పర్యావరణం బుద్ధి జీవులైన మానవులే పర్యావరణాన్ని కాపాడాలని అది మనకు ప్రకృతి నేర్పిన పాఠం. విద్యార్థి దశ నుండి సైన్స్ పట్ల ఆశక్తి పెంచుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఓ వెంకటరమణ, ఉపాధ్యాయులు మోహన్, లావణ్య పాల్గొన్నారు.

కన్నుల పండుగగా రథోత్సవం

తేరు పై ఊరేగిన దేవేరులు...

విశాలాంధ్ర-వి.కోట: మండల కేంద్రంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం కన్నుల పండుగగా రథోత్స వము జరుపుకున్నారు. ఇందు లో భాగంగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారు తేరు పై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. అంతకు మునుపు మధ్యాహ్నం పెద్ద ఎత్తున వేణుగోపాల స్వామి ఆలయం వద్దకు చేరుకున్న భక్తులు ఆలయం వద్ద నుండి రథాన్ని లాగి మొక్కులు చెల్లించారు. అనంతరం సాయంత్రం కాంతులీనే విద్యుత్ వెలుగుల మధ్య ప్రత్యేకంగా పూలతో అలంకరించిన రథం మేళ తాళాలు, కోలాటాలు నాట్యాల నడుమ గోవింద నామస్మరణాలతో పట్టణ వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా స్వామి అమ్మవార్ల ఏటి ఉత్సవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు మొదటగా వచ్చే ఉత్సవం త్రిశూల చక్ర స్నానంతో ఉత్సవాలు ప్రారం భించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా ఈ ఏడాది మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలన్న ఎమ్మెల్యే ఆదేశాలతో చక్కటి ఏర్పాట్లు ఆలయావరణంలో చేపట్టారు. బుధవారం ఉదయం 9 గంటలకు స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు అనంతరం అలంకార మండపంలో ప్రత్యేక మంత్ర ఉత్సవాలు నడుమ స్వామి అమ్మవార్లను దేదీవ్యంగా అలంకరించి అలంకార మండపం నుంచి స్వర్ణముఖి నది వద్దకు తీసుకువచ్చి ప్రధాన అర్చకులు స్వామినాథన్ ఆధ్వర్యంలో అర్చక స్వాములు ఏటి ఉత్సవం విశిష్టతను వివరిస్తూ స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. మహిళ భక్తులు త్రిశూల స్నానం కోసం భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. ఈ సందర్భంగా త్రిశూల స్థానం అనంతరం స్వామి అమ్మవారి ఉత్సవ మూర్తులు వాహనాల మండపానికి చేరుకొని ప్రత్యేక అలంకరణలు మేళతాళాలు మంగళ వాయిద్యాలు నడుమ, మొదటగా వినాయకుడు, సుబ్రహ్మణ్యస్వామి, చండికేశ్వరుడు పైలట్ లా ముందు వెళుతుండగా స్వామివారు నంది వాహనంపై, అమ్మవారు సింహవాహనంపై భక్త జనానికి దర్శన భాగ్యం కల్పించారు. అడుగడుగునా స్థానికులు హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి బొజ్జల రిషితా రెడ్డి, ఆలయ ఈవో బాపిరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, వేద పండితులు అర్ధగిరి స్వామి, డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, ఏఈఓ లోకేష్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ నాయుడు, పర్యవేక్షణ దారులు హరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులందరూ రిజిస్ట్రీ పోర్టల్‌లో పేరు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండలంలోని స్వంత పొలం కలిగిన రైతులందరూ రిజిస్ట్రీ పోర్టల్ నందు తమ పేరును నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి వి.రమేష్ తెలిపారు. బుధవారం ఆయన వెండోడు, పాలిచెర్ల రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతు రిజిస్ట్రీ ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వెబ్ లాండ్, పట్టా పొలాలు కలిగిన రైతులను మాత్రమే మాత్రమే నమోదు చేయడం జరుగుతుందని, మిగిలిన డి - పట్టా మరియు సిజిఎఫ్ఎస్ పొలాలకు మలి విడత నమోదుకు వీలు కల్పిస్తారని తెలిపారు. ప్రతి రైతు సేవాకేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ నందు రైతు నమోదు కార్యక్రమము జరుగుతుందన్నారు. ఈ కార్యమంలో విఏఏ కె.శివ, చక్రి మరియు రైతులు పాల్గొన్నారు.

స్టైఫండ్ పెంచేంత వరకు సమ్మె విరమించేది లేదు

- పశు వైద్య విద్యార్థులు

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయంలో నిరవధిక సమ్మె 10వ రోజుకు, రిలే నిరాహార దీక్ష 6వ రోజుకు చేరుకుంది. స్టైఫండ్ పెంపుదలపై ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టమైన ప్రకటన చేయకపోవడంతో, పశు వైద్య విద్యార్థులు నల్ల రిబ్బన్లు ధరించి మౌన నిరసన చేపట్టారు. తమ న్యాయమైన డిమాండ్‌ను మరింత గట్టిగా వినిపించేందుకు విద్యార్థులు ఇప్పుడు ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నారు. గత 13 సంవత్సరాలుగా పశు వైద్య విద్యార్థుల స్టైఫండ్ రూ.7,000గానే కొనసాగుతోంది. ఈ కాలంలో అన్ని రంగాల్లో మహమారులు పెరిగినా, ఇతర ప్రొఫెషనల్ కోర్సులకు సంబంధించి విద్యార్థుల స్టైఫెండ్లు పెరిగినా, పశు వైద్య విద్యార్థుల స్టైఫండ్ మాత్రం పెరగలేదు. 2022లో 28 రోజులపాటు నిరవధిక సమ్మె చేసినప్పుడు, అప్పటి పశుసంవర్ధక శాఖ మంత్రి సిదిరి అప్పలరాజు "ఇది చాలా చిన్న సమస్య, వెంటనే పెంచుతాం" అని హామీ ఇచ్చారు. కానీ, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంపై విద్యార్థులకు పూర్తి విశ్వాసం ఉంది. వైద్య విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, ఇతర వైద్య విద్యార్థులకు అందుతున్న ప్రోత్సాహాన్ని పశు వైద్య విద్యార్థులకు కూడా అందించాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వం వీలైన త్వరలోనే స్పందించి, స్టైఫండ్ పెంపుదలకు తగిన చర్యలు తీసుకుంటుందనే ఆశతో విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. అయితే, ప్రభుత్వం స్పందించని వరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదు అని విద్యార్థులు స్పష్టం చేశారు.

చెత్త నుంచి సంపద సేకరణపై శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ లోని స్వచ్ఛ సంకల్ప చెత్త నుంచి సంపద కేంద్రం లో బుధవారం చెత్త నుంచి సంపద నిర్వహ ణపై విస్తరణ అధికా రులు, ఏర్పేడు రేణి గుంట మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. తిరుపతి జిల్లా కోఆర్డినేటర్ శిరీష, జిల్లా రిసోర్స్ పర్సన్ భరత్ కుమార్, కిషోర్ చెత్త సేకరణ, శుద్ధి, వర్మీ కంపోస్ట్ ఎరువులు తయారుచేసిన వాటిని పర్యవేక్షించి, కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిపిఒ సుశీల దేవి కరకంబాడి కేంద్రాన్ని పరిశీలించి ఒక్కో పంచాయతీలో రోజుకు ఎంత చెత్త సేకరిస్తున్నారు అన్న పూర్తి వివరాలు కార్యదర్శి ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిపిఒ సుశీల దేవి మాట్లాడుతూ ఫిబ్రవరి 15వ తేదీ నుంచి ఒక హ్యాబిటేషన్ తీసుకొని తడి చెత్త పొడి చెత్త సేకరణను చేపట్టాలన్నారు. రోడ్డుమీద ఎక్కడ చెత్త కుప్పలు కనబడకుండా చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని 68 సార్లు వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లను ఫిబ్రవరి 15 నాటికి పూర్తి స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట ఈ ఓ పి ఆర్ డి ప్రభురావు, ఏర్పేడు ఈవోపీఆర్డి రమణ కుమార్, కరకంబాడి పంచాయతీ కార్యదర్శి రమేష్, రెండు మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మృతి చెందిన టిడిపి వీరాభిమాని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-రామకుప్పం: మండల పరిధిలోని మనేంద్రం గ్రామ పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ వీరాభిమాని జయప్ప కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తుది శ్వాస విడిచారు విషయం తెలుసుకున్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి అక్కడికి చేరుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు మృతదేహానికి ఘనంగా నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు పది వేల రూపాయలు నగదును అందజేశారు. కార్యక్రమంలో మనేంద్రం పంచాయతీ అధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీరాములు రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ వెంకటరమణ, చంద్రశేఖర్ రెడ్డి, ఆదిల్ భాష, తదితరులు పాల్గొన్నారు.

అధిక రుసుములు వసూలు చేస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర-కార్వేటినగరం: దరఖాస్తుల దారుల నుంచి అధిక రుసుములు వసూలు చేస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో చంద్రమౌళి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్నెట్, మీసేవా కేంద్రాల యజమానులతో ఎంపీడీవో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల కోసం ఆన్లైన్ దరఖాస్తుల కోసం వచ్చే లబ్ధిదారుల నుంచి మీ సేవా కేంద్రాల్లో అధిక రుసుములు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందాయని, అలాంటి వాటికి స్వస్థి పలకాలన్నారు. సచివాలయాల్లో రూ.50 అయితే మీ సేవా కేంద్రాల్లో రూ. వంద నుంచి రెండు వందల వరకు ఫీజులు తీసుకున్నట్లు దరఖాస్తు దారులు ఆరోపిస్తున్నారన్నారు. ఇది మళ్లీ పునరావృత్తం అయితే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మంచి ప్రవర్తనతో మెలగాలి

-అక్రమ కేసులకు స్వస్థి పలకండి

-జీవనశైలి మార్చుకోండి

-నగరి డీఎస్పీ సయ్యద్ మహ్మద్ అజీజ్

విశాలాంధ్ర-కార్వేటినగరం: హత్యలు, దొంగతనాలు, మానభంగాలు, మాదక ద్రవ్యాల అమ్మకాలకు దూరంగా ఉంటూ మంచి ప్రవర్తనతో మెలగాలని నగరి డీఎస్పీ సయ్యద్ మహ్మద్ అజీజ్ అన్నారు.బుధవారం స్థానిక సీఐ కార్యాలయంలో కార్వేటినగరం సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లకు నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ నేరాలకు దూరంగా ఉంటూ సత్ ప్రవర్త కలిగి ఉన్న వారికి కేసు మాఫీ చేసే అవకాశం ఉంటుందన్నారు. మహిళలపై ఆగాయిత్యాలు, హత్యలు, దొంగతనాలు, అక్రమార్జన కోసం మాధక ద్రవ్యాలు అమ్మకాలు వంటి వాటికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. అలాగే పలు రకాల కేసుల్లో రౌడీ షీటర్గా ఉంటున్నవారు వయోపరిమితి పెరిగి, అనారోగ్యంతో బాధపడుతున్న వారు డాక్టర్ సర్టిఫికేట్తో పాటు వినతి పత్రాన్ని స్థానిక ఎస్.ఐలు, సీ.ఐకి అందించినట్లయితే వారి ఆరోగ్యపరిస్థితిని పరిశీలించి కేసునుంచి తొలగించడానికి తమ వంతు ప్రయత్నిస్తామన్నారు. ఈ అవకాశాన్ని నిందితులుగా ఉన్న వారు సద్వినియోగం చేసుకుని, గ్రామాల్లో జరిగే గంజాయి, సారా, మద్యం వంటి అమ్మకాల వివరాలను పోలీస్ల దృష్టికి తీసుకొచ్చి సహకరించి తమ నిజాయితీని చాటుకోవాలని సూచించారు. నిందితులుగా ఉన్న వారు తమ జీవన శైలిలో మార్పు తెచ్చుకుని డౌ పీటర్ ను నుంచి తొలగిస్తామని హామీ ఇచ్చారు. మీలో ప్రవర్తనలో మార్పులేకుండా గ్రామాల్లో గొడవలు సృష్టించడం, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, దొంగతనాలకు పాల్పడటం, గంజాయి వంటి మాధక ద్రవ్యాలు అమ్మకాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే వారిపై పీడీ యాక్టు తోపాటు ఇప్పుడున్న కేసులు చాలా కఠినమైనవని అందుకు బాధ్యులు కాకుండా ఉండాలని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు మీపై ప్రత్యేక నిఘా ఉంచుతారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీ.ఐ హనుమంతప్ప, ఎస్.ఐలు రాజ్కుమార్ (కార్వేటినగరం), సుమన్ (శ్రీరంగరాజపురం), వెంకటసుబ్బయ్య (వెదురుకుప్పం) పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

లోకాయుక్త ఫిర్యాదుపై ఆర్డీవో విచారణ

విశాలాంధ్ర-వి.కోట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణంలో భాగంగా భూములు పోగొట్టుకున్న బాధితులు లోకాయుక్త లో ఇచ్చిన ఫిర్యాదు పై బుధవారం పలమనేరు ఆర్.డి. ఓ. భవాని విచారణ చేపట్టారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్దకు రెవెన్యూ అధికారులతో చేరుకున్న ఆర్డీవో బాధితులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. 20 ఏళ్ల క్రితం ఎక్సాల్ పట్టా ఇచ్చిన భూములను జూనియర్ కళాశాల కోసం తీసుకున్నారని అయితే తిరిగి బాధితులకు ఎలాంటి భూమి గానీ ఇంటి స్థలాలు గాని ఇవ్వకపోవడంతో న్యాయం కోసం తాము లోకాయుక్త ఆశ్రయించాల్సి వచ్చిందని బాధితులు ఆర్డీవోకు విన్నవించారు. ఇక్కడ భూములు కోల్పోయిన భూములేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. అంతేకాక కళాశాల సమీపంలోనే మరో స్థలాన్ని చూపించినా గత పాలకులు ఆ స్థలాన్ని వారి అనుచరులకు కేటాయించుకున్నారని తమకు అన్యాయం చేశారని ఆమె ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల నుండి వారి వద్ద ఉన్న పూర్తి ఆధారాలను ఆర్డీఓకు సమర్పించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంట తాసిల్దార్ పార్వతి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐఐటి జెఇఇ మెయిన్స్లో అమరావతి అకాడమీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-తిరుపతి: నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ) మంగళవారం విడుదల చేసిన జెఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో తిరుపతిలోని అమరావతి ఐఐటి అకాడమీ (కృష్ణారెడ్డి బి.వి.కే. (గ్రూప్) లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు బి.అరుణ్ కుమార్ రెడ్డి 99.938, వి కేయూస్ సాయి 99.42,వై మనీష్ 98.98, కె సాయి సంతోష్ 98.50, జే లక్ష్మీ మాధురి 97.54, టి.వంశీకృష్ణ 97.54, కీర్తన రెడ్డి 97.46,టి మానస్ కుమార్ 97.46, వి.కార్తిక్ శివ తేజ 97.23, జి.లాశ్య 97.03 పర్సెంటైల్ సాధించారు. జాతీయస్థాయిలో 95 శాతం పైగా 50 మంది విద్యార్థులు పర్సెంటైల్ సాధించారని 100 మందికి పైగా విద్యార్థినీ, విద్యార్థులు 90 శాతం సాధించారని చైర్మెన్ బివి కృష్ణారెడ్డి తెలిపారు. అదేవిధంగా ఇంత ఉన్నత స్థానం సాధించడం ఎంత ముదావహం అని ఈ విజయాలు సాధించడానికి దోహదపడిన అధ్యాపకులను, అధ్యాపకేతర సిబ్బందికి, విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాల చైర్మన్ బి వి కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆర్ పార్థివ్ రెడ్డి అభినందనలు తెలిపారు.

క్షేత్రస్థాయిలో అన్ని సర్వేలు పూర్తి చేయాలి: ప్రత్యేక అధికారి

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండల కేంద్రం ఎంపీడీవో కార్యాల యంలో బుధవారం ప్రత్యేక అధికారి వి.వెంకట శేషయ్య నిర్వహించిన సమావేశంలో మండల స్థాయి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఆధార్ సర్టిఫికెట్లు జనన ధ్రువీకరణ పత్రాలు ఆన్లైన్లో నమోదు చేయించాలని అధికారులకు దిశ అనే ఉద్దేశించారు. అలాగే గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వాహణా పనులు నిరంతరం చేపట్టాలన్నారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఉదయం సాయంత్రం తప్పనిసరిగా అటెండెన్స్ నమోదు చేయా అలా అన్నారు. ప్రతి సోమవారం పీజిఆర్ఎస్ పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం వీడియో కాన్ఫరెన్స్ కు అందరు మండల స్థాయి అధికారులు ఉదయం తొమ్మిది గంటలకు హాజరు కావాలి అన్ని గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయి పర్యటన చేయాలని, త్రాగునీటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పారిశుద్ధ్యం నిర్వహణ కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో బాలాజీ, పంచాయతీ విస్తరణ అధికారి శారదా దేవి, డిప్యూటీ తాసిల్దార్ రమేష్ బాబు, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ నందిని, డాక్టర్ లికిత, ఏఎస్ఐ బి. చంద్రబాబు ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

75 వసంతాలు పూర్తి చేసుకున్న ఏపీ ఈఈ యూనియన్ 1104

విశాలాంధ్ర-తిరుపతి: ఏపీ ఈ ఈ యూనియన్ 1104, 75 వసంతాలు పూర్తి చేసుకుని 76వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా తిరుపతి సర్కిల్ కార్యాలయం ఆరు ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.సురేంద్ర నాయుడు ఏపీఎస్పీడీసీఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ లక్ష్మీ నరసయ్య సీజీఎం రెవెన్యూ ధర్మ జ్ఞాని జిఎం మురళి నరేంద్ర సురేంద్ర ఏవో సురేంద్ర ఎస్సీ ఓ.శ్రీనివాసులు ఏఏఓ శ్రీనివాసులు, ఎంఎన్ పి.శైలజ, వి.దేవేందర్ రెడ్డి ఏపీ ఎస్పీడీసీఎల్ డిస్కం సెక్రటరీ చేతుల మీదుగా ఘనంగా రక్తదాన శిబిరం ప్రారంభింపబడినది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని చిత్తూరు చిత్తూరు రూరల్ పుత్తూరు తిరుపతి పట్టణం తిరుపతి రూరల్ ఎంఆర్టి సర్కిల్ ఆఫీస్ కార్పొరేట్ ఆఫీస్ పీలేరు మదనపల్లి పుంగనూరు డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు మరియు వారి వారి డివిజన్లో రక్తదానం చేసే మెంబర్లతో అత్యధిక సంఖ్యలో పాల్గొని 224 మంది రక్తదానం చేయడం జరిగినది. 1104 యూనియన్ కార్మికుల సమస్యలపైనే కాదు వారి యొక్క క్షేమ క్షేమం కోరి కార్య నిర్వహణలో భాగంగా ప్రమాదానికి గురైన కార్మికుల కష్టాలు చూసి వారు రక్తం లేని కారణంగా సమస్యలు రాకూడదని సామాజిక సేవ కూడా చేస్తూ రక్తదానం ద్వారా అందరికీ ఆదర్శంగా 1104 యూనియన్ నిలుస్తోందని ముఖ్య అతిథులుగా పాల్గొన్న పి.సురేంద్ర నాయుడు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా 75 వసంతాలు పూర్తి చేసుకుని 76వ సంవత్సరంలో అడుగిడి కార్మికుల యోగక్షేమాలే పరమావధిగా భావిస్తూ మేనేజ్మెంట్తో గాని ప్రభుత్వంతో కానీ సత్సంబంధాలు నెలకొల్పుకొని కార్మికుల సమస్యలపై నిత్యం పోరాడుతూ వారి క్షేమమే యూనియన్ సంక్షేమమని భావించే ఏకైక యూనియన్ 1104 మాత్రమే అని వచ్చిన అతిథులు పేర్కొనడం జరిగినది. డిస్కాం సెక్రటరీ వి.దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ మన కరెంటు కార్మికులు ఎటువంటి సందర్భాల్లోనైనా ప్రాణాలకి తెగించి వినియోగదారుల సేవే మాధవ సేవ అని భావించి ముందుకు వెళ్లే ఏకైక సంస్థ మన యూనియన్ మాత్రమే మన కార్మికులు మాత్రమే అని వేనోళ్ళ పొగిడారు. బార్డర్ లో సైనికులు మాత్రమే ప్రాణాలకొడ్డి మన బార్డర్ను సంరక్షిస్తూ ఉంటే బార్డర్ లోపల మన దేశంలో ఉంటూ కరెంటు 24 గంటలు వెలిగిస్తూ దేశ ప్రగతిలో కరెంటు ఉద్యోగుల భాగస్వామ్యం మరువలేనిదని తెలిపారు.

ఈ-ఆఫీసు పై శిక్షణా కార్యక్రమము

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సూళ్ళురుపేట డివిజన్ లోని అన్ని మండలముల సంబంధించిన సిబ్బందికి ఈ-ఆఫీసు పై శిక్షణా కార్యక్రమమును యం.పి.డి.ఓ ఆఫీసు కార్యాలయము, సూళు ళ్ళురుపేట నందు నిర్వహించడం జరిగినది. ఈ-ఆఫీసు వలన ఫైళ్ల నిర్వహణ చాలా సులభతరం మరియు పారదర్శకంగా నిర్వహించవచ్చునని శిక్షణా కార్యక్రమము నందు సూళ్లూరుపేట రెవెన్యు డివిజినల్ అధికారి కిరణ్ పై తెలియజేసారు. పై కార్యక్రమము నందు అన్ని సూళ్ళురుపేట డివిజన్ లోని అన్ని మండలముల సంబంధించిన రెవెన్యూ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

78 గంటల్లో హత్య కేసును ఛేదించిన చంద్రగిరి పోలీసులు

విశాలాంధ్ర-చంద్రగిరి: అన్నదమ్ముల వివాదంపై మధ్యవర్తిత్వం చేసిన వ్యక్తిపై దాడి జరుగగా దాడిలో తీవ్రంగా గాయపడ్డ వేమూరి పాపయ్య నాయుడు (62) చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. మృతుడు చిన్న కొడుకు వేమూరు హరీష్ జరిగిన ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు ముద్దాయి తక్కిలపాటి హరి నాయుడు (35)ను అదుపులోకి తీసుకున్నారు. శ్రీనివాస మంగాపురం వద్ద ముద్దాయితోపాటు కారును కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలను చంద్రగిరి సిఐ సుబ్బరామిరెడ్డి మీడియాకు వెల్లడించారు. కేసులో సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ముని ప్రసాద్, కానిస్టేబుల్స్: మునిరత్నం, పురంధర్, దివాకర్ చురుగ్గా వ్యవహరించి ముద్దాయిని పట్టుకోవడం జరిగింది.

రేపు చిత్తూరు ఎంప్లాయిమెంట్ ఆఫీస్ వద్ద జాబ్ మేళా

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్, రాష్ట్ర సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ సహకారంతో ఈనెల 14వ తేదీన చిత్తూరు ఎంప్లాయిమెంట్ ఆఫీస్ వద్ద ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వెలుగు ఏపిఎం ఫరీద్ మస్తాన్, జాబ్ మేళా నిర్వాహకులు రూపేష్, లోకేష్, కృష్ణయ్యలు తెలిపారు. కొటక్ కంపెనీ గ్రూప్ ద్వారా బిఎస్ఎస్ మైక్రో ఫైనాన్స్ 50 ఉద్యోగాలు, మెడ్ ప్లస్ మెడికల్ స్టోర్స్లో 53 ఉద్యోగాలు, కె.వి.ఆర్ జువెలర్స్ 10 ఉద్యోగాలు భర్తీ చేయడానికి జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ ఉద్యోగాలకు హాజరయ్యే అభ్యర్థులకు 18 నుంచి 35 లోపు వయసు ఉండాలన్నారు. మిగిలిన వివరాలకు వెలుగు ఆఫీస్లో సంప్రదించాలని వారు కోరారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: వృక్షాలను నాశనం చేయరాదు, నీటిని ఆదా చేయాలి, నీటిని కలుషితం చేయరాదు, కొండలను తవ్వరాదు, గాలిని కాలుష్యం చేయరాదు, అని ప్రపంచ దేశాలు కోడైకుస్తుంటే చాప కింద నీరు లాగా పర్యావరణాన్ని ఎన్ని విధాలుగా నాశనం చేయాలో ప్రత్యక్షంగాను పరోక్షంగాను నాశనం చేస్తూనే ఉన్నారు. బైరెడ్డిపల్లి మండలం కమ్మనపల్లి పంచాయతీ జాలారిపల్లికి కూత వేటు దూరంలో ఉన్న కొండను పిండిని చేస్తున్నారు. ఈ కొండను పగులుకొట్టే క్రమంలో భారీ పేలుడు కలిగిస్తున్నారు. ఈ పేలుడు దాటికి చుట్టుపక్కల ఉన్న రైతులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని దూరంగా వెళ్ళిపోతున్నారు. ఈ పేలుళ్లకి కిలోమీటరు దూరం వరకు ఉన్న ఊర్లు కూడా కంపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న బెంగళూరు, చెన్నై జాతీయ రహదారి నిర్మాణం కోసం ఈ రాళ్ళను వాడుతున్నారు. భూమి లోపలకు భారీ జిలెటిన్ స్టిక్స్ పెట్టి సొరంగాలుగా తవ్వి రాళ్ళను తీస్తున్నారు. ఈ ప్రకంపనలకు రాబోయే కాలంలో భూ సమతోస్థితి దెబ్బతినే అవకాశం ఉందని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. భూకంపాలు వచ్చే అవకాశం కూడా లేకపోలేదని మేధావులు వాపోతున్నారు. చిన్నపాటి బోరు వేయాలంటే లక్ష ప్రశ్నలు సంధించే భూగర్భవనులు శాఖ ఇటువంటి భారీ తవ్వకాలను సమర్ధించుకోవడంలో రోడ్ల అభివృద్ధి అనే సాకు చూపిస్తోంది. అభివృద్ధిని పక్కన పెడితే పర్యావరణ పరిరక్షణ పల్లీలు కొడుతుందని బైరెడ్డిపల్లి మండల ప్రజలు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు సంఘటన స్థలాన్ని చేరుకొని పరిస్థితిని వీక్షించి చర్యలు తీసుకోవాలని పలువురు తెలియజేస్తున్నారు.

మార్చి 6-9 తేదీల్లో 'ఇండియావుడ్ 2025'

విశాలాంధ్ర-తిరుపతి: అగ్రగామి వృత్తిపనులు, ఫర్నిచర్ తయారీ ప్రదర్శన 'ఇండియావుడ్ 2025' మార్చి 6-9 తేదీలలో న్యూఢిల్లీ ఎన్సీఆర్ (గ్రేటర్ నోయిడా)లోని ఇండియా ఎక్స్పో మార్కెట్ అండ్ సెంటర్ (ఐఈఎం ఎల్)లో జరుగుతుంది. న్యూరెమ్బర్గ్మెస్సెన్ ప్రపంచ వ్యాప్త వృత్తి పనుల పోర్ట్ఫోలియోలో భాగమైన ఈ ప్రత్యేకమైన మైల్స్టోన్ ఎడిషన్, ఇండియాను ఒక తయారీ శక్తిగా, వృత్తిపనులు, ఫర్నిచర్ రంగంలో ఒక ముఖ్యమైన ప్రపంచ నాయకుడిగా వెలుగుచూస్తున్న దిశగా ప్రతిబిం బిస్తుంది. ఇండియావుడ్ తన ప్రారంభం నుండి వృత్తి పనుల, ఫర్నిచర్ తయారీ రంగాల విస్తరణలో కీలకపాత్ర పోషించింది. ప్రొడ్యూసర్లు, సరఫరాదారులు, సాంకేతిక నిపుణులు, వృత్తిపరిశ్రమ ప్రొఫెషనల్స్ను ఒక వేదికపైకి తీసుకువస్తున్న ఈ ప్రదర్శన గత రెండున్నర దశాబ్దాల్లో సాంకేతిక అభివృద్ధులు, సస్టైనబుల్ ప్రాక్టీసెస్, ప్రపంచ స్థాయి సహకారాలను పునరుద్ధరించింది. ప్రస్తుతం ప్రపంచంలో మొదటి ఐదు ఫర్నిచర్ తయారీదారులలో భారత్ ఒకటిగా ఉందని, ఫర్నిచర్ ఎగుమతులు 20 శాతం పెరుగుతున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి.

కార్పొరేషన్ లోన్‌లు గడువు పెంపు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం బిసి, కాపు, ఇబిసి, కమ్మ, రెడ్డి, వైశ్యా, క్షత్రియ, నాయి బ్రాహ్మణ, కుమ్మర/శాలివాహన, మేదర సామాజిక వర్గం వారి సంక్షేమ, అభివృద్ధి కొరకు అన్ని జిల్లాల బి.సి కార్పోరేషన్ల ద్వారా ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయదలచిన స్వయం ఉపాధి పథకం క్రింద తిరుపతి జిల్లాలో రూ.25.065 కోట్ల సబ్సిడి, రూ.25.065 కోట్ల బ్యాంకు లోను మొత్తం రూ.50.13 కోట్ల విలువ గల 1979 స్వయం ఉపాది యూనిట్లు యూనిట్లు మంజూరు చేయుటకు ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసిన విషయం మన అందరికి తెలిసిందే, సదరు నోటిఫికేషన్ క్రింద ఫిబ్రవరి 12 ఆఖరు తేది వుండగా, దరఖాస్తు తేది పొడిగించాలి అని ఎక్కువ సంఖ్యలో వచ్చిన అభ్యర్ధనల మేరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మూడు రోజులు పొడిగించి ఫిబ్రవరి 15 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారి చేసింది. తదుపరి తేది పొడిగించే అవకాశం లేదని ఆ ప్రకటంలో తెలిపారు. ఈ అవకాశంను వినియోగించుకొన వలసినదిగా తిరుపతి జిల్లాలోని దరఖాస్తుదారులకు ఆ ప్రకటన ద్వారా తెలియజేశారు.

స్విమ్స్ నందు రేడియోలాజికల్ ఫిజిక్స్ (మెడికల్ ఫిజిసిస్ట్) లెక్చరర్ పోస్టులకు ఇంటర్వ్యూ

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) అడహక్ బేసిస్ కన్సాలిడేటెడ్ ప్రాదిపదికన 'రేడియోలాజికల్ ఫిజిక్స్ (మెడికల్ ఫిజిసిస్ట్) లెక్చరర్ పోస్టులు మొత్తం (4) కు నియామకం కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నదని స్విమ్స్ రిజిస్ట్రార్ డా౹౹ అపర్ణ ఆర్ బిట్లా తెలియజేస్తున్నారు. పోస్టుల వివరాలు 1. లెక్చరర్ ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ (మెడికల్ ఫిజిసిస్ట్) పోస్టుల సంఖ్య : 04 నెలకు వేతనం: 61,000/ 1. వయస్సు -42 సంవత్సరాలు 2. విద్యా మరియు సాంకేతిక అర్హతలు: ఆధునిక రేడియోథెరపీ చికిత్సను ప్లాన్ చేయడంలో అనుభవం ఉన్న గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి మెడికల్ / రేడియోలాజికల్ ఫిజిక్స్లో లెక్చరర్ పోస్టులకు అప్లై చేయువారు హిందూ మతానికి చెందిన వ్యక్తులు మాత్రమే అర్హులువాక్ ఇన్ ఇంటర్వ్యూ తేదీ 19వ తేది బుధవారం మధ్యాహ్నం 2.00 గంటలకు పాత డైరెక్టర్ కార్యాలయం (కమిటీ హాల్) స్విమ్స్, తిరుపతి నందు ఇంటర్వ్యూ జరుగును. ఆసక్తి ఉన్న అభ్యర్థులు వాక్ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు. ఒరిజినల్ సరిఫికెట్లుతో పాటు జిరాక్స్ కాపీలను మరియు రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో పాటు ధరఖాస్తు ఫారమ్లో పేర్కొన్న విధంగా తీసుకొని రాగలరు. వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులకు టి.ఏ. డి.ఏలు చెల్లించబడవు. ఎంపికైన తరువాత అభ్యర్థులు వెంటనే పోస్టులో చేరాలి. దరఖాస్తు ఫారం అర్హత మరియు ఇతర వివరాల కొరకు స్విమ్స్ వెబ్సైట్ను https://svimstpt.ap.nic.in సందర్శించగలరు.

స్విమ్స్ యాజమాన్య చట్ట వ్యతిరేక ప్రకటనకు సిపిఎం ఖండన

విశాలాంధ్ర-తిరుపతి: స్విమ్స్ ఆసుపత్రిలో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రేడియాలజికల్ ఫిజిక్స్(మెడికల్ ఫిజిసిస్ట్)4 లెక్చరర్ ఉద్యోగాలకు యాజమాన్యం తరపున రిజిస్ట్రార్ డాక్టర్ అపర్ణ ఆర్ బిట్లా ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో హిందూ మతస్తులు మాత్రమే ఉద్యోగాలకు అర్హులని పేర్కొనడం రాజ్యాంగ వ్యతిరేక చర్యగా సిపిఎం భావిస్తున్నది. టీటీడీ ఆలయ వ్యవహారాలు, పూజాదికాలలో మతం అంశం పరిగణలో ఉండాలని, పరిపాలన వ్యవస్థలోనూ, విద్య, వైద్య, ట్రాన్స్ పోర్ట్ రంగాలలో మతం పేరిట వివక్ష చూపటం సమంజసం కాదని, తక్షణం ఈ రాజ్యాంగ వ్యతిరేక ప్రకటనను ఉపసంహరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఇటువంటి చట్ట వ్యతిరేక ప్రకటనలను ప్రజాస్వామికవాదులు వ్యతిరేకించాలని, ఈ ప్రకటనను ఉపసంహరించుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు.

కారు తో సహా ఎర్రచందనం దుంగలు స్వాధీనం

విశాలాంధ్ర-పీలేరు: కారు తో సహా ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకొని ఒకరిని అరెస్టు చేయడం జరిగిందని పీలేరు సంచారదల నిఘా విభాగం అధికారి గురు ప్రభాకర్ తెలిపారు తమకు అందిన అర్హత సమాచారం మేరకు పీలేరు మార్గంలోని ఎం జె ఆర్ కళాశాల సమీపంలో తమ సిబ్బంది చే నిఘా ఉండగా అచట వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక కారు అతివేగంగా వచ్చుచుండడాన్ని వెంబడించి అశోక్ నగర్ కాలనీ వద్ద పట్టుకున్నా పట్టుకోవడం జరిగిందని తెలిపారు కారులోని వ్యక్తులు ఐదుగురు చీకటిలో పారిపోగా ఒకరిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు అందులో 9 ఎర్రచందనపు దొంగలు కారు విలువ సుమారు 15 లక్షలు ఉంటుందని తెలిపారు ఈ దాడిలో ఎఫ్ ఆర్ ఓ చంద్రశేఖర్ ప్రతాప్ ఎఫ్ బి ఓ కుప్పు స్వామి ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ లో శ్రీ కృష్ణరెడ్డి సిద్ధార్థ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-మదనపల్లె: నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు ప్రకటించిన జేఈఈ మెయిన్స్ లో స్థానిక ప్రశాంత్ నగర్ లోని శ్రీకృష్ణారెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎన్. కృష్ణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు ఆలిండియా స్థాయిలో అత్యుత్తమ పర్సంటేజ్లు సాధించాలని "తెలిపారు. ఇందులో కె. సాయి సిద్దిక్ష 93.48 శాతం, డి.పవన్ తేజ రెడ్డి 93.28 శాతం, యెస్.స్పందన 89.77 శాతం, ఎ. వెంకటసాయి దీపక్ 89.2 శాతం మార్కులు సాధించినట్లు తెలిపారు. వీరితో పాటు 30 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్స్ అర్హత సాధించి శ్రీకృష్ణారెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాలను అత్యున్నత స్థాయిలో నిలిపారని తెలిపారు. విద్యార్థులకు అంకితభావంతో విద్యాబోధన చేసిన అధ్యాపకుల కృషిని ప్రశంసించారు. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మండలం రైతు శ్రీకాంత్ రెడ్డి పంట పొలాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్ర నాయక్ బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన ప్రతి పంటను ఆర్ ఎస్ కే సిబ్బంది ద్వారా ఈ పంట నమోదును తెలిపారు అలాగే రైతుల విశిష్ట సంఖ్యను రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ గ్రామ సహాయకుల ద్వారా పొందాలని ఆయన పేర్కొన్నారు ఈనెల 28 లోగా రైతులు తమ తమ సమీప రైతు కేంద్రాలలో నమోదు చేసుకోవాలని తెలిపారు తద్వారా పీఎం పీఎం కిసాన్ సన్మాన్ నిధి అన్నదాత సుఖీభవ వివిధ సంక్షేమ పథకాలలో లబ్ధి పొందవచ్చునని తెలిపారు కార్యక్రమంలో పీలేరు డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వైవి రమణ

యోగాతో మానసిక ప్రశాంతత

విశాలాంధ్ర-పీలేరు: యోగ సాధన ద్వారా మానసిక ఒత్తిడిని దూరం చేస్తూ ప్రశాంతతను పొందడం ద్వారా అనేక రకాల జబ్బులను ఏ విధంగా తగ్గించుకోవచ్చు అనే అంశంపై స్థానిక షీ దివ్య యోగ విద్యాలయం కోటపల్లి రోడ్డులో నూతనంగా ప్రారంభించిన యోగా కేంద్రంలో విజయవాడ నుండి వచ్చిన ప్రముఖ యోగ మరియు ఆయుర్వేద నిపుణులు డాక్టర్ మాణిక్యేశ్వరరావు అవగాహన కల్పించడం జరిగినది అని షీ సంస్థ నిర్వాహకులు డాక్టర్ పి వి ఎస్ లక్ష్మి మరియు సలహాదారులు రాయల సుధాకర్ రాయలు తెలిపారు. మాట్లాడుతూ నేటి సమాజంలో ఒత్తిడిని అన్ని వయసుల వారు ఎదుర్కొంటున్నారని ప్రతినిత్యం యోగలోని ప్రాణాయామ ధ్యానాలను సాధన చేయడం ద్వారా వీటిని అధిగమించి ప్రశాంతమైన జీవితాన్ని గడపగలరని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేయడం జరిగినదని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ మమత లక్ష్మి శ్రీనివాస్ గుప్తా హాస్పిటల్ నుండి పాల్గొని అనేక రకాల జబ్బులకు మందులను వాడుతూ యోగ సాధన కూడా చేయడం వలన జబ్బులనుంచి త్వరగా కోలుకునే అవకాశం ఉందనితెలిపారు. కార్యక్రమంలో చివరిగా కుప్పం నుంచి వచ్చిన యోగా మాస్టర్ గణేష్ వివిధ రకాల ఆసనాలతో అందరిని అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో యోగసాధకులు ఆకులభాస్కర్ మదనపల్లి నుండి కిరణ్ కుమారి భువనేశ్వరి తిరుపతి నుండి మరియు వివిధ రంగాల యోగ ఔత్సాహకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

తిరుమలలో వైభవంగా మాఘ పౌర్ణమి గరుడ సేవ



విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమల శ్రీవారి ఆలయంలో బుధవారం సాయంత్రం మాఘ మాస పౌర్ణమి గరుడసేవ వైభవంగా జరిగింది. రాత్రి 7 నుండి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.

ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వైకాపా తప్పులను కూటమి ప్రభుత్వంపై రుద్దడం సబబు కాదు

విశాలాంధ్ర:-మదనపల్లె : గత వైకాపా ప్రభుత్వంలో తాము చేసిన తప్పులను ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై రుద్దడం ఆ పార్టీ నాయకులు,మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి తగదని బిజెపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్ పేర్కొన్నారు.బుధవారం మదనపల్లి పట్టణం,సొసైటీ కాలనీ నందుగల భాజపా కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సాయి లోకేష్ మాట్లాడుతూ 2019-24 మధ్యలో వైకాపా అరాచక,రాక్షస పాలనలతో విసిగిపోయిన ప్రజలు 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి కనివిని ఎరుగని విజయాన్ని అందించారన్నారు.వైకాపా ప్రభుత్వం అవలంబించిన విధానాలతో రాష్ట్ర పరిస్థితి దయనీయంగా మారిందని, దీనిని చక్కపెట్టేందుకు ప్రధాని నరేంద్ర మోడీ,ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమన్వయంతో పనిచేస్తున్నారన్నారు.ఇకపోతే రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వైకాపా హయాంలో 17 మెడికల్ కళాశాలలకు అనుమతి ఇచ్చిందని, వాటిని రాజకీయ కక్షతో కూటమి నాయకులు అడ్డుకుంటున్నారని విమర్శించడం సిగ్గుచేటన్నారు.రాష్ట్ర వైద్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ ఎంతో సమర్థవంతంగా పనిచేస్తున్నారని,కేంద్ర పెద్దలను సంప్రదించి మెడికల్ కళాశాలల నిర్మాణం వాటి నిర్వహణపై ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారని కొనియాడారు. మదనపల్లి మెడికల్ కళాశాల నిర్మాణంలో ఎటువంటి నాణ్యత లేదని మెడికల్ అసోసియేషన్ అధికారులు ధ్రువీకరించిన విషయం ఎంపీకి తెలియదా అని ప్రశ్నించారు. 17 మెడికల్ కళాశాలలో ఇస్తున్నామని గొప్పలు చెప్పడం తప్ప నిర్మాణం చేసింది,ఒకటి లేదన్నారు.నరేంద్ర మోడీ విద్య,వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతని స్తున్నారని, ఇందుకు సీఎం చంద్రబాబు సహకారం

అందిస్తున్నారని స్పష్టం చేశారు.ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిపిపి విధానంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను అభివృద్ధి చేస్తామని చెప్పడం మంచి సంకేతమన్నారు.దీనిపై వైకాపా నాయకులు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారన్నారు. వారికి అధికారంపోయిన అబద్ధాలు, అవాస్తవాలు ప్రచారం చేయడం మానుకోలేదని విమర్శించారు. ఇప్పటికైనా ఇలాంటి అనవసర ఆరోపణలు చేయడం మానుకుని,రాష్ట్ర అభివృద్ధికి వైకాపా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి, బిజెపి పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్, నాయకులు బండి ఆనంద్, పిల్లస్వామి నాయక్,పూల నాగరాజు,మఠం కిరణ్ కుమార్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచి

ఆకలి బాధలు తీర్చండి

విశాలాంధ్ర- బద్వేలు: మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఏ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక బద్వేల్ పురపాలక సంఘ కార్యాలయం వద్ద బుధవారంబద్వేల్ మున్సిపల్ వర్కర్స్ ఏ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం మున్సిపాలిటీ మేనేజర్ సుధీర్‌కి వినతి పత్రం అందించడం జరిగినది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న123 నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీలలో ఇంజనీరింగ్ విభాగాలైన మంచినీటి నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ, టౌన్ ప్లానింగ్ నిర్వహణ,పిట్టర్స్,మెకానిక్స్, కంప్యూటర్ ఆపరేటర్లు, ఆఫీసు నిర్వహణ, బిల్ కలెక్టర్స్, సూపర్వైజర్స్, వాచ్మెన్, తదితర విభాగాలకు చెందిన సుమారు 13,000 మంది కార్మికులు 20 నుండి 25 ఏళ్లుగా ప్రజలకు ప్రభుత్వం తరపున సేవలందిస్తున్నారని వీరికి 2018 సంవత్సరం వరకు పారిశుద్ధ్య కార్మికులతో పాటు సమానంగా జీతాలు చెల్లించారని ప్రస్తుతం పారిశుద్ధ్య కార్మికుల కంటే తక్కువ వేతనాలు చెల్లించడం సరైనది కాదని, ప్రస్తుతం వస్తున్న 13 వేల రూపాయల వేతనంతో పెరుగుతున్న నిత్యవసర సరుకులు ధరలు, ఇంటి అద్దెలు, పిల్లల చదువులు, అనారోగ్య ఖర్చులు అధికమవడంతో దుర్భరమైన జీవనాన్ని అనుభవిస్తూన్నరని, రాత్రింబగలు ఎండ ,వానలను లెక్కచేయక ప్రమాదకర పనులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు జీవో ఎంఎస్ నెంబర్ 36 తేదీ 01-03-2024 ప్రకారం వేతనాలు పెంచాలని, నిత్యం ప్రమాదకర పరిస్థితులలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు రిస్కు అలవెన్స్ చెల్లించాలని, పనిచేసేందుకు అవసరమైన పనిముట్లు,కిట్లు, యూనిఫారం అందించాలని, అదనపు పనులు కేటాయించినప్పుడు టీఏ డీఏలు చెల్లించాలని, కాంట్రాక్ట్ వర్కర్స్ రెగ్యులైజేషన్ అండ్ యాక్ట్ 1970 ప్రకారం శాశ్వత స్వభావం కలిగి అత్యంత ప్రమాదకర విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, జీవో ఎం ఎస్ నెంబర్ 12 తేదీ 23-01-2024 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు సంక్రాంతి పండుగ బోనస్ 1,000/- రూపాయలు చెల్లించాలని, 16 రోజుల సమ్మె కాలపు ఒప్పందాల మేరకు అవసరమైన జీవోలను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కాలువ నాగేంద్రబాబు, పట్టణ అధ్యక్షులు పులి శ్యామ్ ప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాల హరి, సిఐటియు పట్టణ నాయకులు రాయప్ప,ఇంజనీరింగ్ కార్మికులు ప్రసాదు,నరసయ్య, ఆదినారాయణ,నాగ సుబ్బారెడ్డి,గురయ్య, నరసింహులు పాల్గొన్నారు.

శ్రీకపిలేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన టిటిడి జేఈవో

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీకపిలేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19 నుండి 28 వరకు జరుగనున్న నేపథ్యంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, స్వామివారి బ్రహ్మోత్సవాలకు ముందు ఫిబ్రవరి 15న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుందని అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఫిబ్రవరి 19 – 28 వరకు శ్రీకపిలేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు, ఫిబ్రవరి 26న మహాశివరాత్రి జరుగనున్న సందర్భంగా ఆలయంలో పుష్కరిణిని పరిశుభ్రంగా ఉంచాలని, ఆకర్షణీయంగా పెయింటింగ్, రంగోలీలు, స్వామివారి వాహనాల మరమ్మత్తులు, పెయింటింగ్, విద్యుత్ కాంతులు, ఫ్లెక్సీలు, పటిష్ఠంగా క్యూలైన్లు, తిరుపతి నగరంలోని ప్రధాన కూడళ్లలో ఆర్చ్ లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు వేసవి నేపథ్యంలో చలువ పందిళ్లు, తాగునీరు, అన్నప్రసాదాలు అందించేందుకు వీలుగా సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేయాలని కోరారు. పెండింగ్ పనులు ఉంటే తక్షణలు అనుమతులు తీసుకుని భక్తులకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అంతకుముందు పుష్కరిణి క్లీనింగ్ ను, క్యూలైన్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి అర్చకులు, డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో కె. సుబ్బరాజు, సూపరింటెండెంట్ కె.పి.చంద్రశేఖర్, డిఈ మల్లయ్య, సీనియర్ అసిస్టెంట్ దాము, టెంపుల్ ఇన్స్పెక్టర్ ఏ. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కలియుగంలో నామ సంకీర్తన మోక్ష ప్రదాయని

: టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి

-అలిపిరి పాదాలమండపం వద్ద ఘనంగా మెట్లపూజ

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవ కార్యక్రమం భజన మండళ్ల సభ్యులకు మోక్షానికి అవసరమైన జ్ఞానాన్ని ప్రసాదించే మహత్తరమైన కార్యక్రమని టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి అన్నారు. దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం బుధవారం తెల్లవారుజామున తిరుపతిలోని అలిపిరి పాదాలమండపం వద్ద వైభవంగా జరిగింది. టీటీడీ దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి పి.ఆర్.ఆనందతీర్థాచార్య ముందుగా మెట్లపూజ నిర్వహించి మెట్లోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భానుప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి అనుగ్రహంతో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతిలో శ్రీవారి మెట్లోత్సవం నిర్విఘ్నంగా జరుగుతుందని తెలియజేశారు. మానవులు జ్ఞాన పూర్వకంగా, శ్రద్ధతో, యోగ్యతానుసారంగా పని చేయాలని, శ్రేయో మార్గమైన ఇలాంటి అంశాలను అలవరుచుకుంటే జీవనం సుఖమయం అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుకు చెందిన 3,500 మంది భజన మండళ్ల సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ కపిలేశ్వరస్వామి వారి ఆలయంలో శ్రీకామాక్షి అమ్మవారికి వెండి ఆభరణాలు విరాళం

విశాలాంధ్ర -తిరుపతి : కపిలతీర్థంలోని శ్రీ కపిలేశ్వర స్వామి ఆలయంలోని శ్రీకామాక్షి అమ్మవారికి 9 కేజీల 115 గ్రాముల వెండి ఆభరణాలను తిరుమల వాస్తవ్యులు ఎన్వీ నరహరి దంపతులు బుధవారం విరాళంగా అందించారు. సుమారు రూ.9.28 లక్షల విలువ చేసే 12 రకాల ఆభరణాలను కపిలతీర్థం ఆలయంలోని ఊంజల్ మండపం వద్ద టిటిడి తిరుపతి జేఈవో వి. వీరబ్రహ్మంకు దాత అందజేశారు. దాత అందించిన వెండి ఆభరణాలలో అమ్మవారికి కిరీటం – 1, చెవులు – 2, చేతులు – 4, పాదాలు – 2, పీఠం – 2, అమ్మవారికి చీర – 1 ఉన్నాయి. అనంతరం ఆభరణాలకు అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దాత ఎన్వీ నరహరి దంపతులను టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం శాలువతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు, టిటిడి డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో కె. సుబ్బరాజు, సూపరింటెండెంట్ శ్రీ కె.పి.చంద్రశేఖర్, డిఈ మల్లయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ ఏ. రవికుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

వసతి గృహాలు, గురుకులాల మరమ్మతులు

శనివారంలోపు నిధుల అంచనాలు పంపండి: జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్ వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : వసతి గృహాల మరమ్మత్తులకు సంబంధించిన అంచనాల ప్రతిపాదనలు శనివారం లోపు పూర్తి స్థాయిలో పంపాలని, శాఖాపరమైన నిధులకు అదనంగా అవసరమైన నిధులను సిఎస్ఆర్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్, ఎంపీ లాడ్స్ తదితర వాటిని వినియోగిస్తున్నామని, అవసరమైన మరమ్మత్తుల మేరకు అంచనాలు తయారు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. గురువారం ఉదయం తిరుపతి కలెక్టరేట్ నుండి సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో, అలాగే మహాత్మా జ్యోతీ రావు పూలే, డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల సమన్వయ కర్తలతో, ఇంజినీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో కనీస అవసర మరమ్మత్తులను త్వరితగతిన సంబంధిత శాఖ అధిపతులు గుర్తించి వాటికి అవసరమైన నిధులకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేసి రానున్న శనివారం నాటికి పరిపాలన అనుమతులకు సమర్పించాలని ఆదేశించారు. శాఖాపరమైన నిధులకు అదనంగా అవసరమైన నిధులను పలు మార్గాల ద్వారా సిఎస్ఆర్, ఎంపీ లాడ్స్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ (డిఎంఎఫ్) సమీకరించి మరమ్మత్తులు చేపడుతున్నామని, అవసరమైన మరమ్మత్తులు మరుగుదొడ్ల రిపేరీ, రన్నింగ్ వాటర్ ఉండేలా ఏర్పాటు, ప్రతి కొళాయికి ట్యాప్ ఉండేలా, ట్యూబ్ లైట్లు ఏర్పాటు, ఎలక్ట్రికల్ వైరింగ్, ఎల్ఈడి బల్బుల ఏర్పాటు, కిటికీలకు దోమల మెష్, అన్ని గదులకు తలుపులు, గదులలో లీకేజ్ లేకుండా మరమ్మత్తులు, ఫ్లోరింగ్ మరమ్మత్తులు, ఆర్వో త్రాగు నీటి ప్లాంట్ వంటి ఏర్పాటుకు అంచనాల ప్రతిపాదనలు పూర్తి స్థాయిలో ఉండాలని సూచించారు. సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ మరమ్మతుల కొరకు ఏపీ ఈడబ్ల్యూఐడిసి ఇంజినీరింగ్ అధికారులు నిధులను సకాలంలో సద్వినియోగం చేసి పనులు నాణ్యతగా చేపట్టాలని, ఏదైనా పొరపాట్లు చేస్తే తీవ్రమైన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. మరుసటి సమీక్ష సోమవారం నాడు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్ నందు జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికార అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏపీ ఈడబ్ల్యూఐడీసీ బాల సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి చంద్రశేఖర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సూర్యనారాయణ, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల జిల్లా సమన్వయకర్త రేష్మ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయకర్త గీత, సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు 15 వరకు పెంపు

- జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర –చిత్తూరు : ప్రభుత్వమందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలను అర్హులందరికీ అందజేయడానికి, లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడువును ప్రభుత్వం ఈ నెల 15 వ తేదీ వరకూ పెంచడం జరిగిందనీ, అర్హులైన నిరుద్యోగ యువత స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన కొరకు దరఖాస్తులు ఈ నెల 15 లోపు అప్లై చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీవారి సేవలో ప్రశాంత్ కిషోర్ దంపతులు



విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : ప్రముఖ రాజకీయ వ్యూహ కర్త జన్ సూరజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రశాంత్ కిషోర్ తిరుమలకు వచ్చారు భార్యతో కలిసి బుధవారం తెల్లవారుజామున సుప్రభాత సేవలో స్వామి వారిని దర్శించుకున్నారు దర్శనానంతరం ప్రశా ంత్ కిషోర్ కు రంగనాయకుల వారి మండ పంలో టిటిడి అర్చకులు వేద ఆశీర్వచనాలు పలుకగా స్వామివారి శేష వస్త్రాన్ని బహుకరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

చిత్తూరులో ...

శిశువు మృతిపై కేసు నమోదు

- ఆరుగురు అరెస్ట్

విశాలాంధ్ర- చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూర్ నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మగ శిశువు మృతిపై చిత్తూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి ఆరుగురుని అరెస్ట్ చేసినట్లు చిత్తూర్ టూ టౌన్ సిఐ నెట్టికంటయ్య తెలిపారు. మంగళవారం కాట్పాడికి చెందిన గుణసుందరి అనే మహిళ నగరంలోని సంతపేటలో మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే ఆ సమయంలో సంతపేటకు చెందిన అలేఖ్య ఈ డెలివరీ ప్రక్రియను పర్యవేక్షించింది. అయితే ఆ శిశువు కొంతసేపటికి అపస్మార క స్థితికి వెళ్లడంతో స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి అక్కడి నుంచి చిత్తూరు ఆస్పత్రికి తీసుకువచ్చారు. అప్పటికే ఆ శిశువు మృతి చెందినట్లు డాక్టర్ నిర్ధారించారు. దీంతో అలేఖ్య ఆస్పత్రి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయడంతో సెక్యూరిటీ సిబ్బంది అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పచెప్పారు. ఈ విషయంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆరుగురిని అరెస్ట్ చేశారు. అయితే చిత్తూరు సంతపేట కేంద్రంగా శిశువుల విక్రయం కొనసాగుతున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తమిళనాడు , చిత్తూరు పరిసర ప్రాంతాల్లో అమాయక గర్భిణీ మహిళలకు డబ్బు ఆశ చూపి వారు ప్రసవించిన తర్వాత , ఆ శిశువులను పిల్లలేని వారికి విక్రయించి కొందరు సొమ్ము చేసుకుంటున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. మంగళవారం జరిగిన సంఘటన కూడా ఇదే తరహాలో జరిగినట్లు , కాట్పాడికి చెందిన గుణసుందరి వచ్చి ఇక్కడ ప్రసవించడం దీనికి బలం చేకూరుతుంది. పోలీసులు మాత్రం బిడ్డ జన్మించిన తర్వాత ప్రథమ చికిత్స అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గుణసుందరి, సుమతి నళిని, అలేఖ్య ,గోపి, చంద్రకళలపై కేసు నమోదు చేసినట్లు చిత్తూరు టు టౌన్ పోలీసులు తెలిపారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

తిరుపతి, నాయుడుపేట, పిచ్చాటూరు, నాగలాపురం, నగరి, డక్కిలి, సదుం, పూతలపట్టు, ఐరాల, తవణంపల్లి, యాదమరి, బైరెడ్డిపల్లె, శాంతిపురం, గుడుపల్లె, చిత్తూరు రూరల్, పాలసముద్రం

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 94909 52134